

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు లక్ష రూపాయల చెక్కు అందజేస్తున్న శంకర్

రాష్ట్ర మహాసభలకు రూ. లక్ష విరాళం..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు నగరంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో సిపిఎం రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించనున్నారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ 'ప్రజాశక్తి' పూర్వ ఉద్యోగి శంకర్ భారీ విరాళం అందజేశారు. ఆదివారం ఇందుకూరుపేటలో జరుగుతోన్న సిపిఎం జిల్లా మహాసభల్లో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుకు పల్లం శంకర్ (ఆగ్రో ఉడ్ ఇంఫ్యాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్) చెక్కును అందజేశారు. గతంలో ప్రజాశక్తిలో పనిచేశానని, అటు తరువాత కష్టపడి ప్రస్తుతం వ్యాపారంలో స్థిరప డుతున్నానని, పార్టీపై అభిమానంతో తన వంతు విరాళం అందిస్తున్నానన్నారు. భవిష్యత్తులో తన సహకారం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలనా ఆకాంక్షించారు. పార్టీకి సహకారం అందించినదుకు వి.శ్రీనివాసరావు శంకర్‌కు శాలువ కప్పి, సీతారాం ఏచూరి పుస్తకం అం దించారు. మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు పదును పెట్టాలి..!

మహాసభల ముగింపు సందర్భంగా ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

- ◆విప్లవ స్ఫూర్తి కొనసాగించాలి
- ◆వి.శ్రీనివాసరావు పిలుపు
- ◆ముగిసిన జిల్లా మహాసభలు
- ◆నూతన నాయకత్వం ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా పోరాటాలకు పదును పెట్టాలని, పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య విప్లవ స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రెండు రోజులు నెల్లూరు జిల్లా 25వ జిల్లా మహాసభలు ఇందుకూరుపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఆదివారం శ్రీనివాసరావు ముగింపు ఉపన్యాసం చేశారు. రెండ్రోజులు ఇందుకూరుపేటలో పార్టీ మహాసభలో ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయని అభినందించారు. నెల్లూరు జిల్లా సిపిఎం ఉద్యమానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య, శ్రీహరి వంటి ఎందరో నేతలు త్యాగాలు చేశారన్నారు. ఇక్కడ జరిగిన భూపోరాటాలు, కూలీ రేట్లు, సారా వ్యతిరేక ఉద్యమం, రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చాయన్నారు. నెల్లూరు జిల్లాలో ఎన్నో ప్రాంతాల్లో వీరోచిత పోరాటాలు జరిగాయని, కొందరు హత్యకు గురయ్యారని, కేసులు, జైలు జీవితాలు అనుభవించారన్నారు. దామరమగుడు, యల్లాయపాళెం, మర్రిపాడు, పెనుబల్లితో పాటు అనేక గ్రామాలు పార్టీకి బలమైన కేంద్రాలుగా నిలిచాయన్నారు. మళ్లీ ఆ గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడేలా పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి కార్యకర్త, ప్రతి ఇంటికీ వెళ్లాలన్నారు. స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. సిపిఎంపై సైద్ధాంతిక దాడి జరుగుతుందని, దీనిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీకి ప్రస్తుతం దేశ, రాష్ట్ర వ్యాపితంగా ప్రతికూల పరిస్థితులున్నాయని, ఇలాంటి సమయంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాపోరాటాలకు పదును పెట్టాలన్నారు. మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ఉద్యమాలను సమీక్షిం చుకున్నారని, రానున్న కాలంలో ఉద్యమాలకు రూపకల్పన చేశారన్నారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల మంచి పోరాటాలు నిర్వహించారని, ఎపి జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, పోర్టులో కంటైనర్ టెర్మినల్ తరలింపునకు వ్యతిరేకంగానూ, భారత్ మాల, సమగ్రాభివృద్ధి ఇలా అనేక అంశాలపై ప్రజలను సమీకరించి, పోరాటాలు చేశారన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. గ్రామ గ్రామానా ఎర్రజెండా ఎగరాలని పిలుపునిచ్చారు. 45 సంవత్సరాల తరువాత నెల్లూరు నగరంలో పార్టీ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, 50 రోజులు పాటు ప్రతి నాయకులు, కార్యకర్త మహాసభల ఏర్పాట్లలోనే ఉండాలన్నారు. నిదులు సమీకరణ, జనమీకరణ, ప్రచారం నిర్వహించాలన్నారు. రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించాలన్నారు. రెండో రోజు సమావేశంలో మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్ర మణ్యం, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, తుళ్లూరు గోపాల్, ఎస్‌కె రేహనా బేగం, ఎం.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శిగా మళ్లీ మూలం రమేష్

27 మందితో జిల్లా కమిటీ - 9 మందితో కార్యదర్శివర్గం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం జిల్లా కార్యదర్శిగా తిరిగి మళ్లీ మూలం రమేష్ ఎన్నికయ్యారు. రెండ్రోజులపాటు ఇందుకూరుపేటలో జరిగిన సిపిఎం జిల్లా 25 మహాసభలు ఆదివారంతో ముగిశాయి. చివరి రోజు ఆపార్టీ నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంది. మొత్తం 27 మందితో జిల్లా కమిటీ ఎన్నిక, 9 మందితో జిల్లా కార్యదర్శివర్గంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా రెండో సారి మూలం రమేష్ తోపాటు కార్యదర్శివర్గంలో మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, కె. అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, మూలి వెంగయ్య, ఎస్‌కె. రహేనా బేగం, ఎం.పుల్లయ్య ఎన్నికయ్యారు. జొన్నలగడ్డ వెంకమరాజు రిలీవ్ అయ్యారు. జిల్లా కమిటీలో ముత్యాల గురునాధం, గండవరపు శేషయ్య, టివివి ప్రసాద్, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరావు, ఎస్‌కె మస్తాన్‌బీ, తిరకాల దయాకర్, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, ఎస్‌కె రెహనాబేగం, అల్లాడి గోపాల్, ఆలూరు తిరుపాలు, గడ్డం అంకయ్య, ఎం. పుల్లయ్య, పి. పెంచలయ్య, ఎస్‌కె అబ్దుల్ గౌస్, ఎస్‌కె అన్వర్ బాషా, కె.పెంచల నరసయ్య,తోపాటు నెల్లూరురూరల్ నుంచి ఇద్దరిని కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎన్నికైన మూలం రమేష్

మహాసభలకు హాజరైన ప్రతినిధులలో ఓ భాగం..

మహాసభలో ఎన్నికైన సిపిఎం జిల్లా నూతన కమిటీ సభ్యులు

18 తీర్మానాలకు మహాసభ ఆమోదం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఇందుకూరుపేటలో జరిగిన సిపిఎం నెల్లూరు జిల్లా మహాసభల్లో 18 తీర్మానాలను మహాసభలో ప్రవేశపెట్టారు. దీనిని ఏకగ్రీవంగా సభ ఆమోదించింది. కరెంట్ ఛార్జీలు తగ్గించాలని, ట్రూఅఫ్ ఛార్జీలు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకంలో నిధులు పెంచాలని, ధాన్యానికి డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని, పూల సుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టుకు వెంటనే నిధులు కేటాయించి, పనులు పూర్తి చేయాలని, వక్ఫ్ చట్ట సవరణలు రద్దు చేయాలని, దళితులపై జరుగుతోన్న దాడులను అరికట్టాలని, మత విద్వేషాలు ఆపి, మత సామరస్యాన్ని కాపాడాలని, పట్టణ నివాసప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని, గిరిజనుల వెనుక బాట తనం, అసమానతులు తగ్గించాలని, కోవూరు సుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని, నూతన మద్యం పాలసీ రద్దు చేసి, మహిళలపై జరుగుతోన్న దాడులను అరికట్టాలని, రామాయపట్నం పోర్టుకు కేంద్రం నిధులు పెంచాలని, చేతివృత్తిదారులను పరిరక్షిం చాలని, కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్దిం చాలని మహాసభలో తీర్మానాలు ప్రవేశపెట్టారు.

మహాసభలో తీర్మానాలు ప్రవేశపెడుతున్న గోగుల శ్రీనివాసులు

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు

పొలిటికల్ స్టంట్ : 'పర్వతరెడ్డి'

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశాలన్నీ ఓ పొలిటికల్ స్టంట్ అని వైసిపి ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక రాంజీ నగర్ లోని వైసిపి నగర నియోజకవర్గ కార్యాల యంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాయచోటిలో ఉపాధ్యాయుడి పై విద్యార్థులు దాడి చేసి చంపడం దురదష్టకర మన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగ్ లు రాజకీయ సమావేశాలకు వేదికగా మారాయన్నారు.

ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

అసాంఘిక కార్యక్రమాల నివారణకు చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. శనివారం అర్ధరాత్రి తర్వాత జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో సిబ్బంది సహకారంతో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. పోలీసు సిబ్బంది క్షుణ్ణంగా వాహనాలు చేసి తనిఖీ చేసి, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా, అక్రమ రవాణా అడ్డు కట్టకు ముమ్మరంగా చర్యలు తీసుకున్నా మన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు వాహ నదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న 24 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో కుల, మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలైన వితంతవులకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు సాజిద్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇన్‌ఛార్జి అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షఉద్దిన్,శేఖర్ పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం.. చేపడుతున్న కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ జెడ్ .శివప్రసాద్ కుమారుడు డాక్టర్ జెడ్ సిద్దు నిఖిత్, ప్రముఖ టిడిపి నాయకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి కుమార్తె డాక్టర్ పెళ్లకూరు ప్రీతిరెడ్డిచే నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిదార్థ్ ఆసుపత్రి ఆదివారం ప్రారంభమైంది. రాజకీయ ప్రముఖులు, వైద్యులు, స్నేహితులు, మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మినీబైపాస్‌రోడ్డులో దీనిని ఏర్పాటు చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, దంపతులు జ్యోతిని వెలిగించి ఆసుపత్రిని ప్రారంభించారు. సీనియర్ రాజకీయనాయకులు, సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన పరికరాలు, వివిధ విభాగాలను ప్రారంభించారు. ఆస్పత్రి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టిడిపి నాయకులు కాకర్ల వెంకట్, తిరుమల నాయుడు, జెన్ని రమణయ్య, డాక్టర్ బి.ప్రసన్న, పెళ్లకూరు రాఘేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని ప్రారంభింస్తున్న వేమిరెడ్డి దంపతులు

మాట్లాడుతున్న వైద్యులు

'అపోలో' ఆస్పత్రిలో

షోల్డర్ రీ ప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి-నెల్లూరు :అపోలో స్పెషాలిటీ ఆస్పత్రిలో అత్యాధునిక రోబోటిక్ విధానం ద్వారా షోల్డర్ రీప్లేస్ మెంట్ సర్జరీలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ షోల్డర్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పమ్మి కార్తీక్ రెడ్డి, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి వెల్లడించారు.ఆదివారం అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు షోల్డర్ రీ ప్లేస్ మెంట్ సర్జరీపై వివరించారు. షోల్డర్ రీ ప్లేస్ మెంట్ సర్జరీలలో ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు చేసే విధంగా నూతన శకం ఆరంభమైందన్నారు. ఇప్పటి వరకు అపోలో ఆస్పత్రిలో రోబోటిక్ విధానం అందుబాటులో ఉందని, దీని ద్వారా 100 శాతం ఖచ్చితత్వంతో షోల్డర్ రీ ప్లేస్ మెంట్ సర్జరీ నిర్వహించే అవకాశం ఉందన్నారు. రోబోటిక్ విధానం ద్వారా చేసే సర్జరీలలో నొప్పి శాతం చాలా తక్కువగా ఉంటుందని, రోగి వేగంగా కోలుకునే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.. దీర్ఘకాలికంగా భుజం నొప్పి అధికంగా ఉన్నవారు, సాధారణ శస్త్ర చికిత్సల ద్వారా నయం చేయలేని ఎముక పగుళ్ల ఉన్నవారు, భుజం ఆపరేషన్లు విఫలమైన వారికి ఈ రోబోటిక్ విధానం ద్వారా షోల్డర్ రీ ప్లేస్ మెంట్ శస్త్రచికిత్స చేస్తే 100 శాతం ఫలితం ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పమ్మి కార్తీక్ రెడ్డి, డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి కోరారు.

ఘనంగా 'అమరజీవి' విగ్రహావిష్కరణ

హాజరైన ఎంపి 'వేమిరెడ్డి' ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని వెంకటనారాయణ బజార్లో ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ అభివద్ధి చైర్మన్ డూండి రాకేష్ ఈ విగ్రహావిష్కరించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు తన ప్రాణత్యాగం ద్వారా తెలుగు ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూ జిల్లాకు చెందిన వారు కావటం ఎంతో గర్వకారణమన్నారు. ఆర్యవైశ్య సంఘం నేతలు తమ సొంత నిధులతో విగ్రహ నిర్మించడం అబి నందించారు. విజన్ ఉన్న సిఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. టిడిపి జనసేన ,బిజెపి పార్టీలు కలసికట్టుగా పనిచేస్తూ ప్రజల సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నాయని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు ఏదైనా కష్టం వచ్చిన వారికి అండగా ఉండటానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందుంటారని తెలిపారు. ఆర్యవైశ్యులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వం రావుని గజమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ తటవర్తి వాసు, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు దర్శి హరికష్ణ, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు కోటా హనుమంతరావు, పట్టణ మండల పార్టీ అ ధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగిర్ల నాగరాజు, ఎంలక్ష్మీనరసింహం ఉన్నారు.

బయటపడ్డ విభేదాలు

కందుకూరు పట్టణంలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆదివారంఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్‌లు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి అనాదిగా టిడిపిలో కొనసాగుతున్న నాయకులు,వ్యక్తులు హాజరు కాలేదు. మోదడుగు వెంకటేశ్వర్లు ,కొత్తూరి సుధాకర్, చీదేళ్ల వేణు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, చీదేళ్ళ పిచ్చయ్య తోపాటు తో పాటు మరికొందరు కూడా కార్యక్ర మానికి హాజరు కాలేదు. నిది చర్చనీయాంశమైంది. ఎంపి,ఎంఎల్‌ఎ, ఇతర ప్రముఖుల పేర్లతో శిలాఫలకం కూడలేకపోవడం విశేషం.

సత్కరించిన మోషే

పట్టణంలోని కూరగాయల మార్కెట్ సెంటర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా వచ్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ నాగేశ్వరం రావుతో కలిసి టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే కలిశారు. బొకె అందజేసి సత్కరించారు.

ఎంపి 'వేమిరెడ్డి'కి ఘనస్వాగతం

ఎంపిగా గెలిచిన తర్వాత తొలిసారి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యానికి ఆదివారం విచ్చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహం ఉన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మట్టి తరలింపును అడ్డుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : మైపాడు గేట్ ప్రాంతం నుంచి రోడ్డు విస్తరణ పనునుల జరుగుతున్న నేపథ్యంలో సదరు కాంట్రాక్టరు తిరుపాల్‌రెడ్డి పనుల్లో భాగంగా తవ్విన మట్టిని అక్రమలే అవుట్లకు తరలించడం దారుణమని, దీనిని అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ఒకటో డివిజన్ నారాయణరెడ్డి పేట ప్రాంతంలో సిపిఐ అనుబంధ రైతు సంఘం, ఎఐవైఎఫ్ సంఘాలు నిరసన చేపట్టారు.ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మున్న షేక్ షానవాజ్ మాట్లాడారు.ఎఐవైఎఫ్. సిపిఐనాయకులు వెంకటేశులు.ముత్యాలు రమణయ్య పాల్గొన్నారు.

సొంత నిధులతో పాఠశాల అభివృద్ధి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కోవూరుపల్లి మండల ప్రాథమిక పాఠశాల అవసరమైన ఐరన్ గ్రిల్స్‌ను కోవూరుపల్లి టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు రామమోహన్ రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల గ్రిల్స్ లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలపడంతో రూ.45 వేల ఖర్చుతో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.

ఆర్‌టిసి సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో బిజెపి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మహిళతో ఆయన మాట్లాడారు. ముందుగా నియోజకవర్గ నాయకులు ముడిమాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు వంశీధర్ రెడ్డి, భరత్ కుమార్ యాదవ్, రంగారావు, నెల్లూరు వెంకట స్వామి నాయుడు, ఎన్.సురేష్, ఆవుల రోశయ్య, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌కు 'డాక్టరేట్'

ప్రజాశక్తి-నెల్లూరు : తాను ఆదరణ ట్రస్టును ఏర్పాటు చేసి దాని ద్వారా కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడంతో డాక్టరేట్ బిరుదు ఇచ్చారని దూడల సుధాకర్ తెలిపారు. జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ వారి చేతుల మీదుగా తమిళనాడులోని ఊటీలో ఆదివారం గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ వారు తనకు ఈ బిరుదు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదరణ ట్రస్టును ఏర్పాటు చేసి ముత్తుకూరు, వెంకటాచలం మండలాలు, ఇతర మండలాల్లో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలియజేశారు.

10న పెన్షనర్లకు క్రీడాపోటీలు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కావలి ఆధ్వర్యంలో 17వ తేదీ జరుగనున్న ఆలిండియా పెన్షనర్స్ డే పురస్కరించుకుని 10వ తేదీ మంగళవారం పెన్షనర్లకు క్రీడా పోటీలు జరుగుతాయని కావలి తాలూకా స్టేట్,గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఉదయం 9గంటలకు పోలీసు పెట్రోలు బంక్ సమీపాన ఉన్న మినీ స్టేడియంలో జరుగుతాయన్నారు. మధ్యాహ్నం పెన్షనర్స్ భవన్‌లో ఇండోర్ గేమ్స్ జరుగుతాయన్నారు. కావున పెన్షనర్ సోదర సోదరీమణులు విశేషంగా పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

'ఎస్‌వియు'లో పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-కావలి : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రాంగణంలో, డిసెంబర్ 7, 8వ తేదీలలో జరిగిన 'టెంపుల్ 2024 అను జాతీయ సదస్సులో భాగంగా, ఆదివారం కావలికి చెందిన పి.బి.ఆర్. విశ్వోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో లైబ్రేరియన్ పనిచేస్తున్న డాక్టర్ ఓ.శేషయ్య రచించిన "కోహ ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.భూపతి నాయుడు, ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.దొరస్వామి నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రచయిత శేషయ్య ప్రసంగిస్తూ ఈ పుస్తకం గ్రంథాలయ నిర్వహణను డిజిటలైజేషన్, చేయడంలోనూ, సమర్ధవంతంగా నిర్వహించడంలోనూ ఎంతగానో ఉపయోగపడు తుందని తెలియజేశారు. కార్యక్రమంలో డెసిడాక్ డైరెక్టర్ డాక్టర్ కె.నాగేశ్వర రావు, ఇన్‌ఫ్లిబ్‌నెట్ డైరెక్టర్ దేవిక, పి.మడల్లి, ఎపి గ్రంథాలయ సంఘం అధ్యక్షులు శ్రీ కల్యాార, ఈ జాతీయ సదస్సు కార్యదర్శి ఆచార్య కొంగర సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిడి పోతు కృష్ణకుమారి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాపయ్య, వారి కుటుంబ సభ్యులు రామకృష్ణ, అనిత, కిరణ్, కవిత సహకారంతో బోగోలు మండలం రామస్వామిపాలెంలో ఉన్న శివాలయంలో ఆదివారం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు భక్తుల రవిచంద్ర మాట్లాడుతూ పేదవారి ఇబ్బందులను శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ వారికి తెలపడంతో వారి స్పందించి దుప్పట్లను అందించినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, గిరిజనులు, గ్రామస్తులు తదితరులున్నారు.

టిడిపి సభ్యత్వం ప్రయోజనాలను వివరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి సభ్యత్వ ప్రయోజనాలు ప్రజలకు వివరించి సభ్యత్వాలను వేగవంతం చేయాలని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సూచించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి రామయ్య లక్ష్మయ్య మాట్లాడుతూ ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సహకారంతో టిడిపి సభ్యత్వాలను వేగవంతం చేస్తున్నామని ఎంఎల్‌ఎ సూచనల మేరకు సభ్యత్వం ప్రయోజనాలను ప్రజలకు వివరించి అత్యధికంగా సభ్యత్వాలను చేస్తామన్నారు. టిడిపి సభ్యత్వాలు నమోదుకు ప్రజలే ఆకర్షితులై ముందుకు వస్తున్నారని ఇదంతా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన కార్యకర్తల జీవిత బీమాపై ఆకర్షితులై కుటుంబాలే ముందుకు వస్తున్నారన్నారు.

కొండెక్కిన కోడిగుడ్డు ధర

ప్రజాశక్తి-గుడ్లూరు

సామాన్య జనానికి అందుబాటులో ఉండే కోడిగుడ్డు ధర అమాంతంగా పెరిగిపోవడంతో గుడ్డు వినియోగదారులపై పెనుభారంగా మారింది. గుడ్లూరు కోడిగుడ్ల మార్కెట్లో రూ.6 నుంచి రూ.7.5లకు ధర పెరగడంతో నిరుపేద కుటుంబాల వారు గుడ్డు కొని తినే పరిస్థితి లేదని కోడిగుడ్ల వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిసెంబరు ప్రారంభం నుంచి రిటైల్ మార్కెట్లో రూ.6నుంచి క్రమంగా పెరుగుతూ రూ.7.5లకు ఆదివారం చేరింది. గుడ్డు ధర ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నట్లు గుడ్డు వ్యాపారులు చెబుతున్నారు. నవంబర్‌లో కార్తీక మాసం సందర్భంగా కోడిగుడ్ల కొనుగోలుదారులు తగ్గిపోయి వ్యాపారం బాగా మందగించినట్లు గుడ్డు వ్యాపారులు తెలిపారు. కార్తీక మాసం పూర్తికాగానే గుడ్డు దొరక్క రెక్కలు వచ్చినట్లు వినియోగదారులు తెలిపారు. కందుకూరు కావలి నుంచి సరఫరా అవుతున్న కోడిగుడ్లు గుడ్లూరులో చిరు వ్యాపారులు కొనుగోలు చేసి మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు అమ్మకాలు సాగిస్తున్నారు. మండల కేంద్రమైన గుడ్లూరులో ఒక కోడి గుడ్డు ధర 7.30 రూపాయలు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో ఎనిమిది రూపాయలు లేఖన అమ్ముతున్నట్లు గ్రామీణ ప్రాంత వినియోగదారులు తెలిపారు. గుడ్డు పది రూపాయలకు పెరిగిన ఆశ్చర్యం లేదని వ్యాపారులు ప్రచారం చేస్తున్నారు.

రక్షిత వ్యవసాయంతో రైతులకు లాభం

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

ఏడాది రైతులు తాము పండించిన పంటను సంరక్షించుకోవడం, ఆహార భద్రతకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపించడంలో రక్షిత వ్యవసాయం ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో డిమాండ్ ఉన్న పూలు, కూరగాయలు సాగుబడి చేసుకొని అధిక దిగుబడి పొందడంతోపాటు, దీర్ఘకాలం సాగుబడి చేసుకొనే దిశగా జిల్లా రైతాంగం అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా రైతాంగం రక్షిత వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లభిస్తుందో జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.సుబ్బారెడ్డి మాటల్లో..

ఇంటర్వ్యూ

ప్రశ్న. ఉద్యానశాఖ ద్వారా అమలు చేస్తున్న రక్షిత వ్యవసాయ పథకంలో రైతులు ఏయే పంటలు సాగుబడి చేసుకోవచ్చు..? ఈ పంటలు సాగుబడి చేసేందుకు ఎటువంటి విధానాలు పాటించాలి..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా రక్షిత వ్యవసాయ పథకంలో రైతులు కూరగాయల పంటలు సాగుబడి చేసుకోవచ్చు. ముఖ్యంగా మిరప, వంగ, టమోటా వంటి దీర్ఘకాలిక పంటలు సాగుబడి చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు. రైతులు వాతావరణ ప్రతికూల పరిస్థితులను అధిగమించేందుకు షెడ్‌నెట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. షెడ్‌నెట్ హౌస్‌లో ఈ పంటను పెంచిన అనంతరం ప్రధాన పొలాల్లో తిరిగి నాటుట వల్ల అధిక దిగుబడి పొందడమే కాకుండా దీర్ఘకాలం పంట కాపు వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రశ్న. జిల్లా రైతాంగం రక్షిత వ్యవసాయం చేసే క్రమంలో షెడ్‌నెట్, పాలిహౌస్‌లు నిర్మాణం ఏ విధంగా ప్రోత్సహిస్తుంది..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఒక ఎకరాలో షెడ్‌నెట్ నిర్మించుకొనేందుకు అయ్యే ఖర్చులో 50 శాతం ప్రభుత్వం రాయితీ గా అందజేస్తుంది. ఉదాహరణకు ఎకరాకు రూ.28.40లక్షలు ఖర్చు అయితే అందులో ప్రభుత్వం రూ.14.20లక్షల వరకు రాయితీ సౌకర్యం కల్పిస్తుంది. అదేవిధంగా పాలిహౌస్ నిర్మించుకొనేందుకు ఎకరాకు అయ్యే ఖర్చులో 50శాతం రాయితీ కల్పిస్తుంది. ఉదాహరణకు ఎకరాకు రూ.37.40 లక్షలు ఖర్చు అయితే ప్రభుత్వం ప్రకటించిన విధంగా 50శాతం రాయితీగా రూ.18.70 లక్షలు రాయితీగా అందజేస్తుంది. ఈ తరహాలో నిర్మించిన షెడ్‌నెట్, పాలీహౌస్‌లలో అధిక విలువ కలిగిన పూలు (కార్నిషన్, జర్బెర, చామంతి) పంట సాగుబడి చేసుకోవచ్చున్నారు.

ప్రశ్న. ఈ తరహా పంటలను రైతులు సాగుబడి చేసేందుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరాకు రాయితీ రూపేణ ఎంత మొత్తం అందజేస్తున్నారు..?

జవాబు. జిల్లాలో రైతులు షెడ్‌నెట్, పాలిహౌస్‌లో పూలపంట (చామంతి) సాగుబడి చేసేందుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరాకు రూ.8.52 లక్షలు రాయితీగా అందజేస్తుంది. అదే విధంగా అత్యధిక పోషక విలువలు కలిగిన కుకుంబర్ (కీరదోస), క్యాప్సికం తదితర కూరగాయలను సాగుబడి చేసుకోనేందుకు ఒక ఎకరాకు రూ.2.80 లక్షల ప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. ఈ పంటల సాగుబడి చేసేందుకు ఉత్సాహం కలిగిన రైతులు మరిన్ని వివరాల కోసం జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయాన్ని సంప్రదిస్తే వారి అనుమానాలను నివృత్తి చేసి ఉద్యాన పంటల సాగుబడికి సహకరిస్తా.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు అశోక్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో టిడిపి నేత, అభివృద్ధి ప్రదాత, తిరుమూరు అశోక్‌రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. నెల్లూరు నగరంలోని ఆర్‌ఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారు 200మందికి పైగా సాధారణ రోగాలకు చికిత్సలను చేపట్టారు. డాక్టర్ జిఆర్ రెడ్డి, రోగులకు చికిత్స చేశారు. ఉచితంగా మందులు అవసరమైన వారికీ ఆపరేషన్‌లు ఉచితంగా మందులు అందజేశారు. మారుమూల గ్రామీణ పేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని అశోక్ రెడ్డి అన్నారు. శిబిరంకు విచ్చేసిన వైద్యులకు అశోక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి యద్దలపూడి నాగరాజు, జివి.నాగరాజు, కిషోర్‌యాదవ్, సుబ్రహ్మణ్యం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

రైల్వే అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట రైల్వే అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని బిట్రగుంట మాజీ సంఘ్ చైర్మన్, రైల్వే విశ్రాంతి ఉద్యోగి పులివెందుల గోవిందరాజులు పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం మన్యం శ్రీనివాసులు ఏర్పాటు చేసిన ట్రీట్‌లో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్జన్‌రాజ్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మాజీ సంఘ్ చైర్మన్, రైల్వే విశ్రాంతి ఉద్యోగి గోవిందరాజులు, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడారు. బిట్రగుంట రైల్వేకు సంబంధించి రైల్వే భూములు 1800 ఎకరాల స్థలం ఉందని, రైల్వేకు సంబంధించిన చిన్న పరిశ్రమను ఏర్పాటు చేయడం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా 2వేల మందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఆరోగ్యంగా జీవించడం కోసం ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల రోగాలు దరి చేరవు అని, వ్యాయామం చేయడం వల్ల రోజంతా ఆనందంగా ఉల్లాసంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పి.జీవన్ కుమార్, జిలాని, జనార్ధన్, మురళి, శేఖర్ బాబు, శ్యామ్‌సుందర్, సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, ఏనుగుల ప్రభాకర్ రెడ్డి, తోటపల్లి ఎజ్రా, సుబ్బరాయుడు, ప్రభావతి, ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్‌లు గోపిశెట్టి శ్రీహరిబాబు, మనోహర్ నాయుడు, రాజన్, రషీద్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగస్తులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి-వింజమూరు



వినతిపత్రం అందజేస్తున్న రాజేష్‌నాయుడు

ఉదయగిరి నియోజక వర్గంలో ఎనిమిది మండలాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని ఎపిఎస్‌ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి ఇన్ ఇన్నోవేటివ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లెక్కమనేని రాజేష్‌నాయుడు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశధార్ రెడ్డి, భరత్ కుమార్, కదిరి వెంకట రంగారావు, రమేష్ రెడ్డి, నంబూరి సురేష్ రెడ్డి తదితరులున్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలకు 24మంది ప్రతినిధులు ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 1, 2, 3, తేదీల్లో జరగనున్న రాష్ట్ర మహాసభలు 24 మంది ప్రతినిధులు ఎన్నికయ్యారు. ఇందుకూరుపేటలో జరిగిన జిల్లా మహాసభల్లో ప్రతినిధులను ఎన్నుకున్నారు. మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, ఎం.వెంగయ్య, గంగవరపు శేషయ్య, టివివి ప్రసాద్, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, ఎస్‌కె.మస్తాన్‌బీ, తిరకాల దయాకర్, దుగ్గిరాల అన్నపూర్ణ, ఎస్‌కె రెహానా బేగం, ఆలూరు తిరుపాలు, గడ్డం అంకయ్య, జి.లక్ష్మీపతి, ఎం.పుల్లయ్య, ఎస్‌కె అబ్దులుగౌస్, ఎస్‌కె రషీద్, జి.వెంకటేశ్వర్లు, కోడె రమణయ్యతోపాటు నెల్లూరు రూరల్ నుండి ఇద్దరికి అవకాశం కల్పించారు. ప్రత్యామ్నాయ్య ప్రతినిధులుగా ఎం వి రమణ, ఆర్ నగేష్, జె.వెంకమరాజు, పి.పెంచలయ్య, గండవరపు శ్రీనివాసులు, కత్తి పద్మ, ముత్యాల గురునాధం ఉన్నారు.

గిరిజనులను ఆదుకుంటాం..

ప్రజాశక్తి-విడవలూరు

గిరిజనులను అన్ని విధాల ఆదుకుంటామని, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుత సిఎం చంద్రబాబు నాయుడు వరకు గిరిజన సంక్షేమమే లక్ష్యంగా టిడిపి పని చేస్తోందని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పార్లపల్లి గ్రామంలో ఎఆర్‌డి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేసి గిరిజనులకు ఆరిక చేయూతనిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. సామాజికంగా వెనుక బడి ఉన్న గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యనందించేందు కోసం కోవూరు నియోజకవర్గం లోని ప్రతి మండలంలో గురుకుల పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన గిరిజనులకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి ఇస్తుందన్న ముఖ్యమంత్రి హామీని గుర్తు చేశారు. ఎస్‌టి సబ్‌ప్లాన్ ద్వారా గిరిజన కాలనీలలో సురక్షిత తాగునీరు, సిమెంట్ రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గిరిజన సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. చాలా మంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేకపోవడం మరికొందరి ఆధార్ కార్డుల్లో తప్పిదాల కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. ఇప్పటికే ఇందుకూరుపేటలో ఆధార్ కార్డుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ ద్వారా గిరిజన బిడ్డలకు 600కు పైగా ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు అందజేశామన్నారు. ఆధార్ కార్డులు లేని కారణంగా గిరిజనులు పలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల అధ్యక్షురాలి స్థాయికి ఎదిగిన కోవూరు మాజీ ఎంపిపి యాకసిరి రమణమ్మను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు రాజకీయ చైతన్యం పొందాలన్నారు. అనంతరం ఎఆర్‌డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బషీర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, మండల నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ఆవుల వాసు, సుధీర్, ఏసోబు, తదితరులున్నారు.

సరుకులు అందజేస్తున్న ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

జొన్నవాడ ఆలయ ఇఒపై ఫిర్యాదు

- విచారణ చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయ ఇఒ శ్రీనివాసులు రెడ్డిపై అమ్మవారి భక్తుడైన బుచ్చి పట్టణానికి చెందిన మల్లికార్జున రావు దేవాదాయ శాఖకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆదివారం దేవాదాయశాఖ అధికారులు ఆలయ ఇఒ శ్రీనివాస రెడ్డిపై విచారణ చేపట్టారు. ఇటీవల ఆలయంలో కాలరాత్రి నవావరణ పూజ అనంతరం దర్శనం కల్పించలేదని సిబ్బందిని మల్లికార్జునరావు అనే భక్తుడు అడిగితే దురుసుగా ప్రవర్తించారని, ఆలయానికి వచ్చే భక్తులను అవమానించే విధంగా ఇఒ శ్రీనివాసులు రెడ్డి ప్రవర్తన ఉందని ఆరోపించారు. దానిపై దేవాదాయ శాఖ విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా డిప్యూటీ కమిషనర్ పెంచలకోన దేవస్థానం ఇఒ పోరెడ్డి శ్రీనివాసులురెడ్డిని నియమించింది. జొన్నవాడ కామాక్షితాయి ఆలయ కార్యాలయం లో ఆర్య భూమి వెంకట శ్రీనివాసులురెడ్డిని విచారణ చేశారు. ఫిర్యాదు చేసిన భక్తుడి నుండి ఇఒ నుండి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ భక్తుడు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని తెలిపారు. ఇరువురు వద్ద నుండి రికార్డు చేసుకున్న స్టేట్‌మెంట్‌ను ఉన్నత అధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

విచారణ చేపడుతున్న అధికారులు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బోధకాలు నివారణపై సర్వే

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బోధకాలు వ్యాధి లక్షణాలు గుర్తించేందుకు శనివారం రాత్రి ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌసద్ బాబు, సిహెచ్ఒ రాజశేఖర్ రాజు, వైద్య సిబ్బంది రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా నౌసద్ బాబు మాట్లాడుతూ గ్రామంలో ఇద్దరు బోధకాలతో బాధపడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో నమూనాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగిన రేషన్ వాహనం

- ఎండలో సరుకులు కోసం దుకాణం వద్ద క్యూ కట్టిన మహిళలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేట పంచాయతీలో రేషన్ ఇచ్చేందుకు వాహనం రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనం రాకపోవడంతో ఇక చేసేదేమీ మండుటెండలోనే రేషన్ షాపు దగ్గర మహిళలు క్యూ కట్టారు. బియ్యం కోసం ఉదయం రాత్రి వరకు పడిగాపులు కాస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఇవ్వాల్సిన రేషన్ విధానం కుంటుపడిపోయింది. రేషన్ సెంటర్‌కు పిలిచి అక్కడే రేషన్ పంపిణీ చేస్తున్నారు. ఇళ్లకు రేషన్ వాహనం రాదా అని, డ్రైవర్ ఎండియును అడిగితే ఉన్నతాధికారులు ఒక్క సెంటర్ చూసుకొని వాహనం పెట్టుకొని రేషన్ ఇవ్వమన్నారని వారిస్తున్నాడు. ప్రస్తుతం రేషన్ బండి వాహనం ఎప్పుడు వస్తుందో అని కూడా సమాచారం ఉండడం లేదు. అందువల్ల రేషన్ నెలలో తీసుకాకుండా ఇబ్బంది పడుతున్నామని, దయచేసి అధికారులు రేషన్ పంపిణీ వాహనం ఎప్పుడు వస్తుందని సమాచారం ఇవ్వాలని, రేషన్ పంపిణీ ఇంటింటికి రాకపోయినా ప్రతి సందులో వాహనం వచ్చి రేషన్ పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోయారు. ప్రతిఒక్క కార్డుదారుడికి కందిపప్పు, రాగులు అందేవిధంగా కృషి చేయాలని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, జిల్లా ఉన్నతాధికారులను పంచాయతీ ప్రజల కోరుతున్నారు.

రేషన్ దుకాణం వద్ద వేచివున్న మహిళలు

ఎంఎల్‌ఎ ఇంట జబర్దస్త్ నటులు సందడి

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఇంట జబర్దస్త్ నటులు ఆది వారం సందడి చేశారు. కావలిలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన వారు ఎంఎల్‌ఎను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంఎల్‌ఎతో కాసేపు ముచ్చటిం చారు. అనంతరం ఆయనతో కలిసి అల్పాహారవిందు చేశారు. కార్యక్రమంలో హైపర్ ఆది, రైజింగ్ రాజు, బుల్లెట్ భాస్కర్, నరేష్, దొరబాబు, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దాతలు

పిల్లలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు జవహర్ భారతి కళాశాల ఉద్యోగులైన రమణమూర్తి - మహేశ్వరి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం తుపాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ద్వారా చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పెళ్లి రోజు సందర్భంగా తమ సంస్థ ద్వారా చదువుకుంటున్న పేద విద్యార్థులకు చికెన్ బిర్యానీ భోజనం పెట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇటీవల విజయవాడలో వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తమ సంస్థ ద్వారా భోజనం ఏర్పాటు చేసి రమణమూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దాతలు రమణమూర్తి - మహేశ్వరి దంపతులు మాట్లాడుతూ తమ పెళ్లి రోజును సంయుక్త సేవాసంస్థ ద్వారా చదువుకుంటున్న పేద పిల్లల మధ్య జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

పేరెంట్ టీచర్స్ సమావేశం

ప్రజాశక్తి-కావలి

వెంగళరావు నగర్ శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎం.సి. కమిటీ అధ్వర్యంలో వార్డు ఇన్‌ఛార్జి సహకారంతో ఎస్ఎంసి చైర్మన్ వి.కల్లయ్య అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ పర్యవేక్షణలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా పట్టణ 2టౌన్ సి.ఐ గిరిబాబు పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులకు చదువు ఆవశ్యకతను గురించి తల్లిదండ్రులు తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తలు గురించి తెలియజేశారు. మరో విశిష్ట అతిథిగా అదే పాఠశాలలో చదివి గుంటూరులో సి.ఐ.గా పనిచేస్తున్న సి.విజయచంద్ర మాట్లాడుతూ తన బాల్యపు జ్ఞాపకాల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన సహపంక్తి భోజనాలు చేశారు. వందన సమర్పణ ఐ.శ్రీనివాసులు, నిర్వహణ బాధ్యతలను పాఠశాలలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎంపిపి పద్మజా రెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి బాలికలను ఈ పాఠశాలలో తల్లిదండ్రులు మెరుగైన విద్యను అందిస్తారనే భావనతో చేర్చడం జరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. ఎంపిడిఒ ప్రసన్నకుమారి, డోనర్ డాక్టర్ షకీలా, ఎస్ఎంసి చైర్మన్ ఎన్ నరేష్, పూర్వ విద్యార్థులు పవిత్ర, దీప, కళ్యాణి, ఎస్ఐ సైదులు, పంచాయతీ సెక్రటరీలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు.

వ్యవసాయంలో సహకారం అందిస్తా..

ప్రజాశక్తి-వింజమూరు

వ్యవసాయ రంగంలో రైతులకు పూర్తి సహకారమందిస్తానని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ తెలియజేశారు. మండలంలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో ఉన్న టిడిపి ప్రధాన కార్యాలయంలో ఎం.జి. ఎలక్ట్రానిక్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ గుది మహేష్, ఏరియా డిస్ట్రిబ్యూటర్ గొట్టిపాటి మాధవరావు, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌ను కలసి యు.వి.ఇన్సెట్ ల్యాంప్ వ్యవసాయ రంగ పరికరం ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ పరికరం ఉపయోగించడం ద్వారా పంట పొలాలలో పురుగుల నివారణకు తోడ్పడుతుందని, తద్వారా పురుగుమందు ఖర్చును తగ్గించుకొని, రైతులు పంట దిగుబడి పెంచుకునే విధంగా ఉపయోగ పడుతుందని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

హాస్టల్ విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-కావలి

కావలి బాపూజీ నగర్లోని ప్రభుత్వ బిసి, కళాశాల, బాలికల వసతి గృహ సముదాయంలో ఆదివారం 2వ పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.గిరిబాబు ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం, ఏర్పాటు చేసి తగు, సూచనలు, సలహాలు, జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల, జిల్లా ఎస్‌పి బాలికల హాస్టళ్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, వారికి అన్ని విషయాల్లో ధైర్యాన్ని నింపి, అవగాహన కల్పించాలని తెలియజేశారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి, షేక్.బాషా, ఎన్.లోకేష్, ప్రిన్సిపాల్, వసతి గృహ సంక్షేమాధికారులు ఎం.జయరామయ్య, చలపతిరావు, విజయలక్ష్మి, నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ గిరిబాబు

పాస్ పోర్ట్ పోయినది

రజి ఉర్ రహమాన్, S/o అమీర్ ఖుర్ ష్రో, కావలి. అను నాకు చెందిన M8830342 నెం. గల పాస్ పోర్ట్ నేను కావలిలో ఇల్లు మారే సందర్భంలో పోయినది. దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు,
Razi Ur Rahamaan
Mobile: **9045282869.**